RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

శుక్రవారం 9 అక్టోబర్ 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 393 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

## దేశం 5జీ-రీచ్అవుట్ భవిష్యత్తు వైపు పయనిస్తోంది



- టెక్నాలజీని అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చేందుకే 'డిజిటల్ ఇండియా'
- డిజిటల్ ఇండియా అనేది టెక్నాలజీని అందరికీ అందుబాటులోకి తెచ్చే దిశగా జరిగిన ప్రయత్నమే
- ఇండియా మొబైల్ కాంగ్రెస్‌లో మోదీ ప్రసంగించారు.
- "డిజిటల్ అంతరం రూపంలో దేశం పెద్ద సవాలును ఎదుర్కొంటోంది
- గత 10-12 ఏళ్లుగా మొబైల్ ఫోన్ ఆధునిక సమాచార సాధనంగానే కాకుండా, సుపరిపాలనకు ఒక ముఖ్య సాధనంగా కూడా ఆవిర్భవించింది
- మొబైల్ ఫోన్ డిజిటల్ ఇండియా దార్శనికతకు కేంద్ర బిందువు

# ఓటమి భయంతోనే బీజేపీ కుట్ర

- ఓటు హక్కు ఉన్నవారు, ఓటు చోరీకి గురైన వారు అంటూ దేశాన్ని రెండు వర్గాలుగా విభజించారు
- ఓటమి భయంతో పేదల ఓట్లు తొలగించేందుకు బీజేపీ కుట్ర అంటూ రేవంత్ ఫైర్
- ఢిల్లీలో ఇండియా కూటమి నిరసనలో పాల్గొన్న సీఎం రేవంత్
- ప్రపంచంలోనే అతిపెద్ద ఓటు హక్కు హరణకు బీజేపీ ప్లాన్ అంటూ ఆరోపణలు
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్
- ఓట్లు తీసేస్తే రేపు రిజర్వేషన్లు కూడా తీసేస్తారని హెచ్చరిక
- గల్లీ నుంచి దిల్లీ వరకూ పోరాటం
- ఎలక్షన్ కమిషన్‌ను సైమన్ కమిషన్‌లా ఉపయోగించేందుకు మోదీ ప్రయత్నం



హైదరాబాద్

ఓటమి భయంతోనే బీజేపీ దేశంలోని పేదల ఓటు హక్కును హరించాలని కుట్ర చేస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. పేదలు, దళితులు, గిరిజనులు, ఓబీసీలు, మైనారిటీలు బీజేపీకి వ్యతిరేకంగా మారడంతో ఆ పార్టీ భయపడుతోందని, అందుకే వారి ఓట్లను దొంగిలించాలని చూస్తోందని ఆయన ధ్వజమెత్తారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో ఇండియా కూటమి చేపట్టిన నిరసనలో రేవంత్ రెడ్డి వరుసగా రెండో రోజు పాల్గొన్నారు. గురువారం రాజ్‌ఘాట్ వద్ద లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఇతర ఇండియా కూటమి నేతలతో కలిసి ఆయన ధర్నాలో కూర్చున్నారు. ఈ సందర్భంగా సీఎం కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో రేవంత్ రెడ్డి బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "మతం, కులం, ప్రాంతం, భాష పేరుతో భారతీయులను విభజించడానికి బీజేపీ ప్రయత్నించింది. ప్రతిపక్షాలను బలహీనపరిచేందుకు, సంస్థలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ఏజెన్సీలను దుర్వినియోగం చేసింది. ఇప్పుడు ఓటమి ఖాయమని తేలడంతో ఓటు హక్కు ఉన్నవారు, ఓటు చోరీకి గురైన వారు అంటూ - మిగతా3లో

# నవంబరు 9న తుది జాబితా



- ఓటరు దరఖాస్తులు, తొలగింపుల గణాంకాల వెల్లడి
- ఫారం-7లపై ఎస్ఈవో క్లారిటీ
- హైదరాబాద్‌లో ఇటీవల భారీగా నకిలీ ఫారం-7లు లభ్యమవడం కలకలం
- తెలంగాణలో కొత్తగా ఓటు కోసం 4,88,417 మంది దరఖాస్తు
- ఓటు తొలగింపు కోసం 24,323 ఫారం-7లు అందాయి



## చివరి రక్తపు బొట్టు వరకు పోరాడుతాం

- సీఈసీ రాజీనామా చేయాల్సిందే'
- మోదీ, షాకు సద్బుద్ధి కలగాలని రాజ్‌ఘాట్ వద్ద ఇండీ నేతల ప్రార్థనలు
- రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించిన ఇండీ కూటమి నేతలు
- కన్నాట్‌ప్లేస్ నుంచి రాజ్‌ఘాట్‌కు ర్యాలీగా చేరుకున్న ఇండీ కూటమి నేతలు
- మోదీ, అమిత్ షాకు సద్బుద్ధి కలగాలని రాజ్‌ఘాట్ వద్ద నేతల ప్రార్థనలు



## సీఈసీ, కమిషనర్ల నియామకాలు రద్దు చేయాలి.. సుప్రీంకోర్టులో పిటిషన్

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నియామకాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్
- ఇద్దరు కమిషనర్ల నియామకం, 2023 చట్టంపైనా పిటిషన్‌లో అభ్యంతరం
- సెలక్షన్ కమిటీ నుంచి సీజేఐని తొలగించడాన్ని ప్రశ్నించిన పిటిషనర్
- సీఈసీ రాజీనామా కోరుతూ దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఆందోళనలు

# దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయం

- హైదరాబాద్‌లో ఇండీ కూటమి 'చలో లోక్‌భవన్' ఉద్రిక్తం
- మంత్రులను అరెస్ట్ చేసి పంజాగుట్ట పీఎస్‌కు తరలింపు
- ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆందోళనలు కొనసాగిస్తాం: మహేశ్ గౌడ్
- ఇంత పెద్ద ఎత్తున వ్యతిరేకత వస్తున్నా కూడా పదవిలో కొనసాగడం సరికాదు
- తక్షణమే ఆయన స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని డిమాండ్




హైదరాబాద్

హైదరాబాద్‌లో 'సేవ్ డెమోక్రసీ' పేరుతో ఇండీ కూటమి ఆధ్వర్యంలో చేపట్టిన చలో లోక్ భవన్ ఉద్రిక్తంగా మారింది. నెక్లెస్ రోడ్ నుంచి లోక్ భవన్ వరకు భారీ ప్రదర్శనగా ఇండీ కూటమి ప్రతినిధులు ర్యాలీ నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, వామపక్ష పార్టీ నేతలు ఈ ప్రదర్శనలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశారు. దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా 'సేవ్ డెమోక్రసీ' పేరుతో ఇండీ కూటమి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో చేపట్టిన 'చలో లోక్‌భవన్' కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు - మిగతా3లో




## జూరాల కాలువకు నీరొదిలిన రైతులపై కేసు

- 14 మంది అన్నదాతలపై ఎఫ్ఐఆర్
- జూరాల ప్రాజెక్టు ఎడమ కాలువ నుంచి బలవంతంగా నీటిని విడుదల చేసిన రైతులపై కేసు
- ప్రాజెక్టు డీఈఈ ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ దాఖలైంది

హైదరాబాద్

జూరాల ఎడమగట్టు కాలువ నుంచి నీటిని విడుదల చేసుకున్న రైతులపై అమరచింత పోలీసులు కేసు నమోదు చేశారు. జూరాల ప్రాజెక్టు అధికారుల ఫిర్యాదుతో 14 మంది రైతులపై ఎఫ్?ఐఆర్ దాఖలు చేశారు. పంటలు ఎండుతున్నందున కాలువలకు నీటిని విడుదల చేయాలంటూ గత నెలలో స్థానిక గ్రామాల రైతులు ఆందోళన నిర్వహించారు. - మిగతా3లో



## సుప్రీంకోర్టు క్షమాగుణం వల్లే దేశంలో నేరాలు

- జస్టిస్ దీపాంకర్ దత్తా
- దేశంలో పెరిగిపోతున్న నేరాల గురించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- గతంలో హత్య కేసుల్లో శిక్షలు 'అరుదైన వాటిలో అత్యంత అరుదైన' సిద్ధాంతం ఆధారంగా ఉండేది
- 'క్షమా గుణానికి ఎక్కడో ఒక చోట ఎండ్ కార్డ్ పడాలి

# వచ్చేది మరో ఎండాకాలమే!

- రాష్ట్రంలో రానున్న రోజుల వాతావరణంపై ఐఎండీ అలర్ట్
- ప్రస్తుతం రాష్ట్రంలో వేసవిని తలపించేలా ఎండలు
- తెలంగాణ నుంచి నైరుతి రుతుపవనాలు నిష్క్రమిస్తాయి
- రానున్న 2 నెలల్లో ఎల్‌నినో ప్రభావం తీవ్రం
- వాతావరణ శాఖ అధికారి శ్రీనివాస్‌రావు



మహాన్ న్యూస్

# నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 8** పెండింగ్ పనులు పూర్తి చేయాలి.. రైతుల కరెంట్ సమస్య పరిష్కరించాలి.. తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలి కలెక్టర్ ను కోరిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంగారెడ్డి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, ప్రజలు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ దృష్టికి తీసుకెళ్లారు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్. గురువారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పట్టణాలు ,వివిధ మండలాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, మౌలిక వసతుల అవసరాలపై కలెక్టర్‌తో విస్తృతంగా చర్చించారు. రైతుల కరెంట్ సమస్యపై ప్రత్యేకంగా ప్రస్తావన నియోజకవర్గంలో రైతులు విద్యుత్ కోతల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కనీసం 8 గంటల విద్యుత్ కూడా సక్రమంగా అందకపోవడంతో సాగు పనులకు ఆటంకం కలుగుతోందని తెలిపారు. రైతులకు అవసరమైన విద్యుత్ సరఫరా సక్రమంగా జరిగేలా సంబంధిత విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్‌ను ఎమ్మెల్యే కోరారు. తాగునీటికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి నియోజకవర్గంలోని పలు గ్రామాలు, ప్రాంతాల్లో తాగునీటి సమస్య ఉన్న నేపథ్యంలో పరిశ్రమలకు నీటి సరఫరా కంటే ప్రజల తాగునీటి అవసరాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. తాగునీటి కొరత ఉన్న ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాలకు వాటర్ ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని కూడా వివరించారు. అంబేద్కర్ భవనాల మంజూరుకు విజ్ఞప్తి యోజకవర్గంలోని అవసరమైన ప్రాంతాల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నూతన భవనాలను మంజూరు చేయాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కలెక్టర్‌ను కోరారు. సామాజిక వర్గాల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అత్యవసర గ్రామాలకు బోర్‌వెల్స్ మంజూరు తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్న అత్యవసర గ్రామాల్లో బోర్‌వెల్స్ మంజూరు చేయాలని గతభేటీలో ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అత్యవసర గ్రామాల్లో రూ.21.50 లక్షల వ్యయంతో బోర్‌వెల్స్ మంజూరు చేసినట్లు తెలిపారు. దీంతో తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్న గ్రామాలకు కొంతమేర ఉపశమనం లభించనుంది. సంగారెడ్డి నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, వివిధ శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను కూడా ఎమ్మెల్యే కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ భేటీలో ధనపు కలెక్టర్ పాండు ,మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి తదితరులు ఉన్నారు.





## వెట్టిచాకిరీ నిర్మూలనపై విస్తృత అవగాహన కల్పించాలి



**మహాన్ న్యూస్ చీఫ్ ఎడిటర్ సుజాత.** -- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి.'స్వేచ్ఛా రథం'ను ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి. వెట్టిచాకిరీ (బాండెడ్ లేబర్) నిర్మూలనపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రాష్ట్రస్థాయి 'స్వేచ్ఛా రథం' ప్రచార కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి గురువారం జెండా ఊపి ప్రారంభించారు. వెట్టిచాకిరీ బాధితులు, అసంఘటిత రంగ కార్మికులకు తమ హక్కులు, అందుబాటులో ఉన్న సహాయ మార్గాలపై అవగాహన కల్పించడంతో పాటు టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 080-69434343 ను విస్తృతంగా ప్రచారం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వెట్టిచాకిరీని పూర్తిగా నిరోధించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. వెట్టిచాకిరీకి సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి, బాధితులను గుర్తించడం, వారిని రక్షించడం, అవసరమైన సహాయం మరియు పునరావాసం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వ్యవసాయం, ఇటుక బట్టీలు, ఆక్వాకల్చర్, గనులు--క్వారీలు తదితర అసంఘటిత రంగాల్లో వెట్టిచాకిరీకి గురయ్యే అవకాశాలు ఉన్నందున, 'స్వేచ్ఛా రథం' ద్వారా ఆయా ప్రాంతాల్లో ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కార్మికులు తమ హక్కులపై అవగాహన పెంచుకుని, ఎలాంటి ఒత్తిడి, బెదిరింపులు లేదా శ్రమ దోపిడీ ఎదురైనా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. అప్పులు, అడ్వాన్సులు, బెదిరింపులు, మోసం లేదా స్వేచ్ఛను హరించే విధంగా బలవంతంగా పని చేయించడం వెట్టిచాకిరీగా పరిగణించబడుతుందని, వెట్టిచాకిరీ చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. బాధితులను గుర్తించి, విముక్తి కల్పించి, పునరావాసం అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని తెలిపారు. 'స్వేచ్ఛా రథం' జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తూ కార్మికుల హక్కులు, వెట్టిచాకిరీని ఎలా గుర్తించాలి, ఎక్కడ ఫిర్యాదు చేయాలి, బాధితులకు ప్రభుత్వపరంగా లభించే సహాయం వంటి అంశాలపై అవగాహన కల్పించనుంది. 080-69434343 టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించడం ద్వారా వెట్టిచాకిరీ ఘటనలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లికార్మిక శాఖ, పోలీసు/మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం (ూుఖ), జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (ఖూూూ), మహిళా శిశు సంక్షేమ శాఖ (ఔజణ)లితో పాటు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ×జుజ ప్రచార సామగ్రి పంపిణీ, మీడియా మరియు సమాచార పౌర సంబంధాల శాఖల సహకారంతో అవగాహన కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించనున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల్లో 'స్వేచ్ఛా రథం' ప్రచార కార్యక్రమం నిర్వహించబడుతోంది. జిల్లా కలెక్టర్ల నేతృత్వంలో సంబంధిత శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయనున్నారు.

## కుబీర్ సబ్ స్టేషన్ 33/11 కే. వీ. పరిధిలో విద్యుత్ కు అంతరాయం.

విద్యుత్ శాఖ. ఏ.ఇ.



**మహన్ న్యూస్ తెలుగు దినపత్రిక.** తేది: 8-10-2026. కుబీర్ మండల ప్రతినిధి మచ్చల మధు. నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం ఉదయం 9 గం. నుండి సాయంత్రం 5 గం.వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని, కుబీర్ సబ్ స్టేషన్ నందు గల 5 ఎం.వీ.ఏ , పీ.టీ. ఆర్ ( పవర్ ట్రాన్స్ఫార్మర్) ను తొలగించి నూతన 8 ఎం.వీ.ఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ను బిగించడం జరుగుతుందని కావున కుబీర్ మండలంలోని పరిసర గ్రామాల్లోని ప్రజలు అందరూ సహకరించాలని విద్యుత్ శాఖ ఏ .ఈ ఒక ప్రకటనలో తెలిపారు.

## నెక్లెస్ రోడ్ ఇందిరా గాంధీ విగ్రహము నుండి రాజ్ భవన్ భారీ నిరసన ర్యాలీ ముఖ్య గౌరవ అతిథులు టిపిసిసి శ్రీ మహేష్ కుమార్ గౌడ్, కుత్బుల్లాపూర్ ఇన్చార్జి శ్రీ కొలను హనుమంత రెడ్డి.




**మహా న్ న్యూస్ అక్టోబర్ 8 పత్రిక విలేకర్ కుర్ర రవీందర్ గౌడ్.** హైదరాబాద్:-- ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ఆరోపణలు అవకతవకలు కు నిరసనగా ఏఐసీసీ ఆదేశాల మేరకు టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ ఇందిరాగాంధీ విగ్రహం నుండి రాజ్ భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్, హనుమంత రెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రజాస్వామ్య హక్కు అని ఓటర్ జాబితాలో పూర్తి పారదర్శకత నిష్పక్ష పారత్వం ఉండాలని అన్నారు ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి ఓటర్ల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీలు, ద్వారా మంత్రివర్యులు, డిసిసి సభ్యులు, జిల్లా స్థాయి నాయకులు, నియోజకవర్గ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా వికాస నాయకు రాలులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మైనార్టీ నాయకులు, ఎస్సీ ఎస్టీ ఎన్ఎస్ యుఐ, ఐ ఎన్ టి యు సి విభాగాల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమంత రెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు పరిరక్షణ కోసం ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని నాయకునిగా తెలిపారు.

## రాహుల్ అరెస్టు.. ప్రజాస్వామ్య గొంతు నొక్కే కుట్ర..

ప్రశ్నించే నాయకుడిని అణచలేరు..



**అక్టోబర్ 08 ఎం నవీన్ మహన్ న్యూస్ ప్రతినిధి.9966132767** అడ్డగోలు ఓట్ల తొలగింపు పై కాంగ్రెస్ పోరాటం ఆగదు.. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేంద్ర కుమార్ రాజీనామా చేయాలి : నీలం మధు ముదిరాజ్.. గురువారం టీపీసీసీ, ఇండియా బ్లోక్ పార్టీల ఆధ్వర్యంలో చలో లోక్ భవన్ కార్యక్రమం పాల్గొన్న నీలం మధు ముదిరాజ్..అడ్డుకుని అరెస్ట్ చేసిన పోలీసులు.. కాంగ్రెస్ లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అరెస్టు ప్రజాస్వామ్య వ్యవస్థపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దాడికి నిదర్శనమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ తీవ్రంగా విమర్శించారు. రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ గురువారం టీపీసీసీ, ఇండియా బ్లాక్ పార్టీల ఆధ్వర్యంలో హైదరాబాద్ నెక్లెస్ రోడ్డు నుండి లోక్ భవన్ వరకు నిర్వహించిన భారీ ర్యాలీ, నిరసన కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు. ర్యాలీగా వెళ్తున్న నేతలను పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేసి వివిధ ఠాణాలకు తరలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజల సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావిస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్ష నాయకుడిగా రాహుల్ గాంధీ బాధ్యత అని, అలాంటి గొంతును అణచివేసేందుకు అరెస్టులను ఆయుధంగా ఉపయోగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వమే ప్రశ్నించే గొంతులను అణచివేసే విధానాలను అవలంబిస్తోందని నీలం మధు మండిపడ్డారు. అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించడం నేరం కాదని, ప్రజల తరఫున నిలబడటం ప్రతిపక్షాల రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని పేర్కొన్నారు. రాహుల్ గాంధీని అరెస్టు చేసినంత మాత్రాన కాంగ్రెస్ పార్టీ వెనక్కి తగ్గదని, ప్రజా సమస్యలపై పోరాటం మరింత ఉధృతం చేస్తామని అన్నారు. అరెస్టులు, కేసులు, బెదిరింపులతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను భయపెట్టాలని చూస్తే అది సాధ్యం కాదని నీలం మధు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి పోరాటం కొత్త కాదని, దేశ స్వాతంత్ర్యం నుంచి ప్రజాస్వామ్య పరిరక్షణ వరకు అనేక సందర్భాల్లో పార్టీ ప్రజల పక్షాన నిలిచిందని గుర్తుచేశారు. నేడు కూడా అదే స్ఫూర్తితో ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడుతున్నామని తెలిపారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల సమస్యలను బలంగా వినిపిస్తోందని నీలం మధు అన్నారు. ఓటు చోరీలో భాగంగా బీజేపీ చేతిలో కీలు బొమ్మగా మారిన కేంద్ర ఎన్నికల కమిషన్ తప్పిదాలను నిలదీస్తున్నందుకే రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రజల గొంతుకగా నిలిచిన నాయకుడిపై ఎన్ని ఆంక్షలు విధించినా ఆయన పోరాటాన్ని ఆపలేరని పేర్కొన్నారు. అధికారంలో ఉన్న వారు రాజ్యాంగ సంస్థలను, ప్రజాస్వామ్య వ్యవస్థలను గౌరవించాలని సూచించారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మరింత పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, వివిధ పార్టీల నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున్న పాల్గొన్నారు.. అంశాలపై అవగాహన కల్పించనుంది. 080-69434343 టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించడం ద్వారా వెట్టిచాకిరీ ఘటనలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో లికార్మిక శాఖ, పోలీసు/మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం (ూుఖ), జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (ఖూూూ), మహిళా శిశు సంక్షేమ శాఖ (ఔజణ)లితో పాటు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ×జుజ ప్రచార సామగ్రి పంపిణీ, మీడియా మరియు సమాచార పౌర సంబంధాల శాఖల సహకారంతో అవగాహన కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించనున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల్లో 'స్వేచ్ఛా రథం' ప్రచార కార్యక్రమం నిర్వహించబడుతోంది. జిల్లా కలెక్టర్ల నేతృత్వంలో సంబంధిత శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయనున్నారు.

## స్వర్గీయ కర్నాటి రాధాకృష్ణ నా తమ్ముడు ఉదయం , 8,10, నిమిషములకు మరణించినాడని కర్నాటి ధనుంజయ ద్వారా తెలిసి సంతాపం ప్రకటిస్తున్న కర్నాటి మనోహర్



ఈరోజు ఉదయం 8:10 నిమిషాలకు స్వర్గీయులు కర్నాటి రాధాకృష్ణ నా తమ్ముడు పోచంపల్లి వాస్తవ్యుడు మరణించడం చాలా బాధాకరం ఎందుకనగా వారి తండ్రిగారు స్వర్గీయ కర్నాటి హనుమంతు అన్నగారు వారికి నాకు సుమారు 40 సంవత్సరముల క్రితం పరిచయము ఉండినది అప్పుడు వాళ్లకు ముషీరాబాద్ ప్రాంతంలో గోపి సారీ ప్రింటింగ్ ప్రెస్ చాలా అద్భుతంగా చాలా పేరు గాంచిన అద్భుతంగా నడిచింది అని చెప్పడానికి నేనే నిదర్శనం అప్పుడు ప్రతి ఆదివారం స్వర్గీయ మా అన్నగారు కర్నాటి హనుమంతు గారి ఇంటికి వెళ్లడం జరిగింది ఈ సంబంధం వారి నాన్నగారితో ఏర్పడిన సంబంధం గా మరొక్కసారి వారి నాన్నగారిని జ్ఞాపకం చేసుకుంటూ స్వర్గీయ కర్నాటి హనుమంతరావు గారికి మరొక్కసారి నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ వారి తమ్ముడిగా వారి అభిమానిగా కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు ఈరోజు మరణించిన కర్నాటి రాధాకృష్ణ చాలా చిన్న వయసులో మరణించడం బాధాకర విషయం భగవంతుడు నా తమ్ముడు రాధాకృష్ణను అతి చిన్న వయసులో వారి వద్దకు తీసుకుపోవడం చాలా చింతిస్తున్నాను ఆవేదన వ్యక్తపరుస్తా ఉన్నాను మరియు రాధాకృష్ణ గారి కుటుంబానికి వారి భార్యా పిల్లలకు భగవంతుడు ఆత్మస్థైర్యాన్నిచ్చి ముందుకు నడిపించాలని కోరుకుంటూ మరియు ఈరోజు మరణించిన నా తమ్ముడు కర్నాటి రాధాకృష్ణ వారికి కూడా భగవంతుడు వారి ఆత్మను శాంతించాలని కోరుకుంటూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌర అధ్యక్షుడు మీ అందరి అభిమాన నాయకుడు మీ కర్నాటి మనోహర్ మహేశ్వరం ఓం శాంతి ఓం శాంతి ఓం శాంతి స్వర్గ లోక ప్రాప్తిరస్తు, ముఖ్య గమనిక కర్నాటి హనుమంతు అన్నగారికి మొత్తం ముగ్గురు కుమారులు పెద్ద కుమారుడు, విగ్నేశ్వర్ ఎల్ఐసి ఆఫీసర్గా పదవీ విరమణ పొందినారు, రెండవ కుమారుడు స్వర్గీయ కర్నాటి నాగేశ్వర్ గారికి నాకు దగ్గర సంబంధాలు అనగా ఇచ్చుకోవడం పుచ్చుకోవడం 40 సంవత్సరాల క్రితం జరిగిందని మరొక్కసారి పాత జ్ఞాపకాలను పంచుకుంటున్నాను మీ కర్నాటి ఈరోజు మధ్యాహ్నం ఒంటిగంటకు నాగోల్ స్మశాన వాటికలో అంత్యక్రియలు జరుగును కాబట్టి అందుబాటులో ఉన్నవారు అందరూ రావాలని మరొక్కసారి కోరుతూ మీ కర్నాటి మనోహర్

# రాహుల్ అరెస్టు.. ప్రజాస్వామ్య గొంతు నొక్కే కుట్ర..

**మహాన్యూ సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 8** ప్రశ్నించే నాయకుడిని అణచలేరు.. అడ్డగోలు ఓట్ల తొలగింపు పై కాంగ్రెస్ పోరాటం ఆగదు.. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేంద్ర కుమార్ రాజీనామా చేయాలి : నీలం మధు ముదిరాజ్..గురువారం టీపీసీసీ, ఇండియా బ్లోక్ పార్టీల ఆధ్వర్యంలో చలో లోక్ భవన్ కార్యక్రమం పాల్గొన్న నీలం మధు ముదిరాజ్..దఅడ్డుకుని అరెస్ట్ చేసిన పోలీసులు.. కాంగ్రెస్ లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అరెస్టు ప్రజాస్వామ్య వ్యవస్థపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దాడికి నిదర్శనమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ తీవ్రంగా విమర్శించారు. రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ గురువారం టీపీసీసీ, ఇండియా బ్లాక్ పార్టీల ఆధ్వర్యంలో హైదరాబాద్ నెక్లెస్ రోడ్డు నుండి లోక్ భవన్ వరకు నిర్వహించిన భారీ ర్యాలీ, నిరసన కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు. ర్యాలీగా వెళ్తున్న నేతలను పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేసి వివిధ ఠాణాలకు తరలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజల సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావిస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్ష నాయకుడిగా రాహుల్ గాంధీ బాధ్యత అని, అలాంటి గొంతును అణచివేసేందుకు అరెస్టులను ఆయుధంగా ఉపయోగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వమే ప్రశ్నించే గొంతులను అణచివేసే విధానాలను అవలంబిస్తోందని నీలం మధు మండిపడ్డారు. అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించడం నేరం కాదని, ప్రజల తరఫున నిలబడటం ప్రతిపక్షాల రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని పేర్కొన్నారు. రాహుల్ గాంధీని అరెస్టు చేసినంత మాత్రాన కాంగ్రెస్ పార్టీ వెనక్కి తగ్గదని, ప్రజా సమస్యలపై పోరాటం మరింత ఉధృతం చేస్తామని అన్నారు. అరెస్టులు, కేసులు, బెదిరింపులతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను భయపెట్టాలని చూస్తే అది సాధ్యం కాదని నీలం మధు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి పోరాటం కొత్త కాదని, దేశ స్వాతంత్ర్యం నుంచి ప్రజాస్వామ్య పరిరక్షణ వరకు అనేక సందర్భాల్లో పార్టీ ప్రజల పక్షాన నిలిచిందని గుర్తుచేశారు. నేడు కూడా అదే స్ఫూర్తితో ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడుతున్నామని తెలిపారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల సమస్యలను బలంగా వినిపిస్తోందని నీలం మధు అన్నారు. ఓటు చోరీలో భాగంగా బీజేపీ చేతిలో కీలు బొమ్మగా మారిన కేంద్ర ఎన్నికల కమిషన్ తప్పిదాలను నిలదీస్తున్నందుకే రాహుల్ గాంధీని లక్ష్యంగా ేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రజల గొంతుకగా నిలిచిన నాయకుడిపై ఎన్ని ఆంక్షలు విధించినా ఆయన పోరాటాన్ని ఆపలేరని పేర్కొన్నారు. అధికారంలో ఉన్న వారు రాజ్యాంగ సంస్థలను, ప్రజాస్వామ్య వ్యవస్థలను గౌరవించాలని సూచించారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ



ఆధ్వర్యంలో మరింత పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, వివిధ పార్టీల నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున్న పాల్గొన్నారు..

## చలో లోక్ భవన్ కార్యక్రమము.

కేంద్ర ఎన్నికల కమిషనర్ గణేష్ కుమార్ రాజీనామా
చేయాలని పిలుపునిచ్చిన కాంగ్రెస్ అగ్రశ్రేణి నాయకులు.



**మహాన్ న్యూస్ అక్టోబర్ 8 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర.** ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు ఇండియా కూటమి ఆధ్వర్యంలో కేంద్ర ఎన్నికల కమిషనర్ గణేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన చలో లోక్ భవన్ కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రివర్యులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, మాజీ మంత్రి దానం నాగేందర్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులు.... ఈ కార్యక్రమంలో బౌరంపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్కాల విజయ్ గౌడ్, నిజాంపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటపాటి మురళి, రంగారెడ్డి నగర్ డివిజన్ పార్టీ అధ్యక్షులు రాధాకృష్ణ, సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు నాగిరెడ్డి, నిజా పేట సర్కిల్ మహిళా అధ్యక్షురాలు కడియాల ఇందిరా, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్, కావలి చంద్రయ్య యువజన కాంగ్రెస్ నాయకులు ఎర్రోళ్ల విష్ణు, దమ్మగారి వెంకట్ రెడ్డి, బండ్ల విజయ్ కుమార్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సాల్మన్ రాజు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నాయకురాలు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యస్. ఐ. ఆర్ నిలుపుదల మరియు జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి

: తానూరు మండల అధ్యక్షులు హునుగుందే పుల్లిక్ గారు



**నిర్మల్ జిల్లా, మహాన్ న్యూస్ శ్రీనివాస్ ముధోల్ నియోజకవర్గం,అక్టోబర్ 08** నిర్మల్ జిల్లా తానూరు మండలం తానూరు లో తానూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హునుగుందే పుల్లిక్ గారి ఆధ్వర్యంలో యస్. ఐ. ఆర్. కు మరియు చీఫ్ ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలనీ డిమాండ్ చేస్తూ మండల తహసీల్దార్ కార్యాలయం లో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.నిన్న ఢిల్లీ లో యస్. ఐ. ఆర్ మరియు చీఫ్ ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా కు వ్యతిరేకంగా ఇండియా కూటమి నిర్వహించిన ధర్నా మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుల అరెస్ట్ ను నిరసిస్తూ వారికి మద్దతూ తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు ఈ రోజు తానూరు మండల అధ్యక్షులు హునుగుందే పుల్లిక్ గారి ఆధ్వర్యంలో తానూరు మండల కాంగ్రెస్ పార్టీ నేతలు,కార్యకర్తలు తహసీల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.మండల అధ్యక్షులు హునుగుందే పుల్లిక్ గారు మాట్లాడుతూ యస్. ఐ. ఆర్ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని అందరూ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని,బీజేపి కి మద్దతూగా ఉన్న చీఫ్ ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమారు ను వెంటనే రాజీనామా చేయాలనీ డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో తానూరు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ప్రియాంక గాంధీ -- రాహుల్ గాంధీపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ ముధోల్‌లో కాంగ్రెస్ పార్టీ నిరసన



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ :08-10-2026 నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతున్న భారత ఎన్నికల కమీష్ నర్ శ్రీ జ్ఞానేష్ కుమార్ తీరునుతీవ్రంగా నిరశిస్తూ ఈ కార్యక్రమం చేపట్టటం జరిగింది కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు శ్రీమతి ప్రియాంక గాంధీ గారు, శ్రీ రాహుల్ గాంధీ గారిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ ముధోల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ సాపేవార్ కిష్టయ్య గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రజాస్వామ్యాన్ని అణచివేసే చర్యలను తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, ప్రజల కోసం ప్రశ్నించే నాయకులపై దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ఇలాంటి ఘటనలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ అఫ్రోజ్ ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్న యాదవ్, మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ విట్టల్ కాంబ్లే, జిల్లా సెక్రటరీ బషీర్, బీసీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ మండల అధ్యక్షులు విశ్వంబర్, అలాగే మాజీ సర్పంచ్ మహేందర్, ధర్మేందర్, అనిల్, అశోక్, గంగ, శేఖర్, వాజిత్, నర్సారెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం... అన్యాయాన్ని ప్రశ్నిద్దాం... కాంగ్రెస్ పార్టీతో ప్రజల పక్షాన నిలుద్దాం! జై కాంగ్రెస్! జై హింద్!

## కోర్టు తీర్పు తర్వాత ఎన్నికలు, బ్యాలెట్ పేపర్ ద్వారానే

**మహాన్ న్యూస్ చీఫ్ ఎడిటర్ సుజాత.** తేదీ 8/10/2026 సుప్రీంకోర్టు తీర్పు తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని రాజుజ అనిలచంద్ర పునేఠా తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి సిద్ధమైన ఓటర్ల జాబితా ఆధారంగానే స్థానిక ఎన్నికలు ఉంటాయని చెప్పారు. బ్యాలెట్ పేపర్ ద్వారానే ఎన్నికలు నిర్వహిస్తామని, ఇప్పటికే బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేశామన్నారు. రెండు నెలలుగా ఏర్పాట్లు సాగుతున్నాయని, ఎన్నికలకు అధికారులంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు



## రామ్ విలాస్ పాశ్వాన్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్



Paswan in 2017

రామ్ విలాస్ పాశ్వాన్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము, 5 జూలై 1946 రోజున మరణము, 8 అక్టోబర్ 20 20 రోజున రామ్ విలాస్ పాశ్వాన్ గారు మరణించినాడు బీహార్ కు చెందిన ఒక భారతీయ రాజకీయ నాయకుడు మరియు మొదటి రెండవ మోడీ మంత్రి వర్గాలలో వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రిగా మరియు ప్రజా పంపిణీ శాఖల క్యాబినెట్ మంత్రిగా పనిచేసినడు పాశ్వాన్ లోక్శక్తి పార్టీ అధ్యక్షుడిగా తొమ్మిది సార్లు లోక్సభ సభ్యుడిగా మరియు రెండుసార్లు రాజ్యసభ ఎంపి గా కూడా పనిచేశాడు ఆయన తన రాజకీయ జీవితాన్ని సంయుక్తలు సోషలిస్ట్ పార్టీ సభ్యుడుగా ప్రారంభించినాడు. 969 లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారు 974లో లోక్ దయ ఏర్పడినప్పుడు వాస్తవం అందులో చేరి దాని ప్రధాన కార్యదర్శి అయ్యాడు ఆయన అత్యవసర పరిస్థితిని వ్యతిరేకించాడు మరియు ఈ కాలంలో అరెస్టు చేయబడ్డాడు ఆయన 1977లో హాజీపూర్ నియోజకవర్గం నుండి జనతా పార్టీ సభ్యులుగా మొదటిసారి లోక్ సభకు ఎన్నికైన మరియు 1980 నుండి 1989 వరకు 1991 నుండి రోశయ్య నుండి ఎన్నికలలో మళ్లీ ఎన్నికయ్యాడు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ ఆహారం మరియు ప్రజా పంపిణీచాక మంత్రి పదవి కాలం 26 మే 2014 నుండి 8 అక్టోబర్ 20 20 వరకు పార్లమెంటు సభ్యుడు రాజ్యసభ పదవీకాలం 28 జూన్ 2019 నుండి 8 అక్టోబర్ 20 20 వరకు వ్యక్తిగత వివరాలు పుట్టింది, 5 జూలై 1946 బీహార్ రాష్ట్రం బ్రిటిష్ ఇండియా భారతదేశం మరణము, 8 అక్టోబర్ 20 20 రోజున వయస్సు 74 సంవత్సరములు మరణ స్థలము న్యూఢిల్లీ భారతదేశం పార్టీ లోక్ రాజకుమారి దేవి వివాహము 1969 విడాకులు 1981 రెండవ వివాహము కరీనా శర్మ 1983 నుండి 20 20 రోజున మరణము పిల్లలు చిరాకు పాశ్వాన్ తో సహా విద్య పాట్నా విశ్వవిద్యాలయం ఎం ఏ ఎల్ ఎల్ బి అవార్డులు పద్మభూషణ్ 2021 మరణ అనంతరం 30 మే 2019 నాటికి 2000లో వాష్వాన్ లోక్ జనశక్తి పార్టీ ఎల్జెపి ని స్థాపించినాడు దానికి అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టినాడు తదనంతరం 2004లో ఆయన అధికారంలో ఉన్న యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలియాంజ్ ప్రభుత్వంలో చేరి రసాయనాలు మరియు ఎరువుల మంత్రిత్వ శాఖ మరియు ఒక్క మంత్రిత్వ శాఖ కేంద్ర మంత్రిగా కొనసాగినాడు ఆయనకు 2021లో మరణ అనంతరం భారతదేశం మూడవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మ విభూషణ్ ను ప్రధానం చేసినారు ఏడు ప్రభుత్వాలు కింద క్యాబినెట్ పదవులు నిర్వహించినందుకు ప్రసిద్ధి చెందిన పాశ్వాన్ భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడు కానీ అత్యంత సుదీర్ఘకాలం పనిచేసిన కేంద్ర మంత్రి ఈరోజు స్వర్గస్తులు రామ్ విలాస్ పాశ్వాన్ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగాబాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

## జి ఎన్ రామచంద్రన్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులు అర్పిస్తూ కర్నాటి మనోహర్




జి ఎన్ రామచంద్రన్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శు భాకాంక్షలు మరియు ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం పూర్తి పేరు గోపాల సముద్రం నారాయణ అయ్యర్ రామచంద్రన్ లేదా జి ఎన్ రామచంద్రన్ అని పిలువబడు జననము, 8 అక్టోబర్ 1922 రోజున మరణము 7 ఏప్రిల్ 2001 భౌతిక శాస్త్రంలో ప్రసిద్ధ భారత శాస్త్రవేత్త తను పెప్టైడ్ నిర్మాణానికై రామచంద్రన్ ప్లాట్ ని సృష్టించినాడు అతను చర్మం యొక్క నిర్మాణం కోసం ఒక ట్రిపుల్ హెలికాల్ మోడల్ ప్రతిపాదించిన వారిలో మొదటివాడు అతను జీవశాస్త్రం భౌతిక శాస్త్రం లలో ఇతర ప్రధాన సేవలు అందించినాడు జననము, 8 అక్టోబర్ 1922 ఈర్నాకులం కేరళ రాష్ట్రం భారతదేశ మరణము, 7 ఏప్రిల్ 2001 రోజున వయస్సు 78 సంవత్సరములు మరణ స్థలము మద్రాస్ తమిళనాడు భారతదేశం జాతీయతా భారతీయుడు రంగములు జీవ భౌతిక శాస్త్రము వృత్తి సంస్థలు సెయింట్ జోసెఫ్ కళాశాల తిరుచిరాపల్లి మద్రాసు విశ్వవిద్యాలయం ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ కావెంటీస్ లేబరేటరీస్ చదువుకున్న సమస్యలు మద్రాస్ విశ్వవిద్యాలయం బ్రిడ్జ్ విశ్వవిద్యాలయం పరిశోధనా సలహాదారులు సివి రామన్ ప్రసిద్ధి రామచంద్రన్ ప్లాట్ ఈరోజు జివన్ రామచంద్రన్ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తున్న శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగాబాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన మీ కర్నాటి మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

## పుష్కరాల పనులు పకడ్బందీగా పూర్తి చేయాలి



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ :08-10-2026 నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. బాసర మండల బాసర గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనులన్నింటినీ పకడ్బందీగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవస్థానం ఈవో కార్యాలయంలో పుష్కరాల పనుల నిర్వహణపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాసరలో శాఖల వారీగా చేపట్టిన పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి అధికారి తమ పరిధిలోని పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, దుస్తులు మార్చుకునే గదులు, పార్కింగ్ తదితర మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. పుష్కరాల నిర్మాణ పనులకు సంబంధించి అటవీ శాఖ అనుమతులు అవసరమైతే వెంటనే ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించాలని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తుల కోసం విశాలమైన పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయడంతో పాటు వారి భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. సమావేశంలో భైంసా సబ్‌కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ సందీప్, హార్టికల్చర్ అధికారి రమణ, ఆలయ ఈవో అంజనా దేవి, తహసీల్దార్ పవన్ చంద్ర తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహాన్ న్యూస్

# జయప్రకాష్ నారాయణ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

జయప్రకాష్ నారాయణ భారత స్వాతంత్ర సమరయోధుడు లోక్ నాయక్ గా ప్రసిద్ధి చెందినవాడు ఈరోజు వారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జిపిగా సుప్రసిద్ధులైన జయప్రకాశ్ నారాయణ జననము 11 అక్టోబర్ 1902 రోజున మరణము, 8 అక్టోబర్ 1979 రోజున భారత స్వాతంత్ర సమరయోధుడు రాజకీయ నాయకుడు 1970 దశకంలో అప్పటి భారత ప్రధాని ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా ప్రతిపక్షానికి నాయకత్వం వహించి సంపూర్ణ విప్లవానికి పిలుపునివ్వడం ద్వారా జయప్రకాష్ నారాయణ చిరస్మరణీయుడయ్యాడు ఇతనిని ప్రజలు లోక్ నాయక్ అని గౌరవంగా పిలుచుకుంటారు భారత ప్రభుత్వం ఇతని 113వ జయంతిని పురస్కరించుకొని ప్రజాస్వామ్య పరిరక్షణ దినంగా ప్రకటించింది జననము, 11 అక్టోబర్ 1902 రోజున సీత అబ్బ్యారా బబ్లియా ఉత్తరప్రదేశ్ రాష్ట్రం భారతదేశంలో జన్మించినాడు మరణము, 8 అక్టోబర్ 1979 రోజున సమస్త భారత జాతీయ కాంగ్రెస్ జనతా పార్టీ ఉద్యమం స్వాతంత్ర సంగ్రామం సర్వోదయ ఎమర్జెన్సీ ప్రారంభ జీవితం జయప్రకాశ్ నారాయణ ఉత్తర ప్రదేశ్ లోని బలియా జిల్లాకు బీహార్ లోని సారం జిల్లాకు మధ్యన గల సీతాఫదియారా గ్రామంలో జన్మించినాడు ఉన్నత పాఠశాల విద్యను కళాశాల విద్యను పాట్నాలు అభ్యసించినాడు అమెరికాలో 8 సంవత్సరములు ఉన్నత విద్యను అభ్యసించినాడు 1929లో భారతదేశం తిరిగి వచ్చాడు అమెరికాలో ఉన్న సమయంలో మార్క్స్ సిద్ధాంతాలను అధ్యయనం చేశాడు ఆ కాలంలోనే ఎంఎన్రాయ్ రచనల ప్రభావానికి లోనయ్యాడు 1920లో జయప్రకాష్ నారాయణ స్వాతంత్ర సమరయోధురాలు కస్తూరిబాయి గాంధీ అనుచరురాలు ప్రభావతి దేవిని వివాహం చేసుకున్నాడు స్వాతంత్ర సమరయోధుడిగా అమెరికా నుండి వచ్చిన వెంటనే జవహర్లాల్ నెహ్రూ ఆహ్వానం మేరకు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ లో చేరి త్వరలోనే మహాత్మా గాంధీ కి ప్రియ శిష్యుడు అయ్యాడు 1932లో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా శాసన ఉల్లంఘన కారణంగా జైలు పాలు అయ్యాడు తరువాత నారాయణ నాసిక్ జైల్లో ఖైదు చేయబడ్డారు అక్కడ అతను రమ్మనుహర్ లోహియా మీను మాసాని అచ్యుత్ పట్వర్ధన్ అశోక్ మెహతా బసవోన్సింగ్ సినహా యూసుఫ్ దేశాయ్ సి కె నారాయణస్వామి ఇతర జాతీయ నాయకులను కలిసినాడు విడుదలైన తర్వాత కాంగ్రెస్లో అంతర్భాగంగా వామపక్ష భావాలతో స్థాపించబడిన కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీకి జనాల సెక్రటరీగా నియమించబడ్డాడు 1942లో క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో సీనియర్ కాంగ్రెస్ నేతలంతా అరెస్టు చేయబడిన సమయంలో జయ ప్రకాష్ నారాయణ రామ్ మనోహర్ లోహియా భాష వంటి వారితో కలిసి ఉద్యమాన్ని ముందుండి నడిపినారు స్వాతంత్ర అనంతరం జేపీ ఆచార్య నరేంద్ర దేవ్ బాసవంసింగ్ వంటి వారితో కలిసి ఉద్యమాన్ని ముందుండి నడిపినాడు స్వాతంత్ర అనంతరం జిపి ఆచార్య నరేంద్ర దేవ్ భాషవన్ సింగ్ మొదలైన వారితో కలిసి కాంగ్రెస్ నుండి బయటకు వచ్చి తమ సోషల్ లిస్ట్ పార్టీ ద్వారా ప్రతిపక్ష పాత్ర పోషించినాడు అనంతరం ఈ సోషలిస్ట్ పార్టీ ప్రజా సోషలిస్ట్ పార్టీగా మారి బీహార్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల రాజకీయాల్లో ప్రముఖ పాత్ర పోషించింది ఎమర్జెన్సీ ఎన్నికల నియమావళి ఉల్లంఘన ఆరోపణ కింద నాటి భారత ప్రధాని ఇందిరాగాంధీ దోషిగా కోరుకుంటూ అలహాబాద్ కోర్టులో తీర్పు వెలువడిన వెంటనే జేపీ ఇందిరా రాజీనామాకు డిమాండ్ చేసి మిలిటరీకి పోలీసు యంత్రాంగానికి చట్టవేర్ధమైన అనైతికమైన ఆజ్ఞలను పాటించనవసరం లేదని సూచించినాడు ఈ పరిణామాలు ఇలా జరుగుతుండగానే ఇందిరా గాంధీ 1975 జూన్ 25వ తేదీన అర్ధరాత్రి నుండి దేశంలో అత్యవసర పరిస్థితి ఎమర్జెన్సీని విధించింది జేపీని ప్రతిపక్ష నేతలను ప్రభుత్వం అరెస్ట్ చేసింది ఆఖరికి కాంగ్రెస్ పార్టీలోనే యంగ్ టర్కులుగా పిలువబడుతున్న అసమతి నేతలను కూడా అరెస్టు చేయబడ్డారు జేపీ చండీగఢ్లో డి టెన్ యుగా ఉంచబడ్డాడు బీహార్ వరదల సమయంలో అచటి పునరావాస కార్యక్రమాన్ని పర్యవేక్షించుటకు ఫేర్వెల్ పై విడుదల కోరిన కూడా ప్రభుత్వం తిరస్కరించింది ఆఖరికి జెపి ఆరోగ్యం క్షీణించడంతో నవంబర్ 12న విడుదల చేయబడ్డాడు చివరికి ఇందిరాగాంధీ జనవరి 18 1977 రోజున ఎమర్జెన్సీని తొలగించి ఎన్నికలను ప్రకటించడంతో ఆమెను ఎదుర్కోవడానికి కాంగ్రెస్కు వ్యతిరేకంగా జేపీ మార్గదర్శకత్వంలో జనతా పార్టీ రూపుదిద్దుకున్నది చివరకు జనతా పార్టీ ఎన్నికలలో కాంగ్రెస్ను గురించి హిందీలో గద్దె దింపి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పరిచి




మొట్టమొదటి కాంగ్రెస్ ఇతర పార్టీగా చరిత్రలో స్థానం పొందింది భారతరత్న భారతదేశంలో ప్రజాస్వామ్యం పురనుద్దనకు పోరాడిన లోక నాయక్ జయప్రకాష్ నారాయణ అక్టోబర్ 8వ తేదీన 1979లో మరణించినాడు మరణ అనంతరం 1998లో భారత ప్రభుత్వం ఇతనికి దేశంలో అత్యున్నత పురస్కారమైన భారతరత్నలు ప్రకటించింది ఇదికాక జేపీ చేసిన ప్రజాసేవకు గుర్తింపుగా 1965లో మెగాసియస్ అవార్డు ప్రకటించబడింది ఈరోజు జయప్రకాష్ నారాయణ గారి వర్ధంతి సందర్భంగా వారికి మరొకసారి ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోరి కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ కర్నాటి

# కే బాలగోపాల్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

కే బాలగోపాల్ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం కే బాలగోపాల్ గారి స్వస్థలం అనంతపురం జిల్లాలోని కంబదూరు మండలంలోని రాళ్ల అనంతపురం మాతామహుడు ప్రముఖ సాహితీవేత్త రాళ్లపల్లి అనంత కృష్ణశాస్త్రి ఈటీవీ2 లో చాలాకాలం తెలుగు వెలుగు కార్యక్రమానికి నిర్వాహకురాలిగా పనిచేసిన మృణాళిని ఈయన చెల్లెలు జననము కందల్ల బాలగోపాల్ 10 జూన్ 1952 రోజున బళ్ళారి కర్ణాటక రాష్ట్రం భారతదేశంలో జన్మించినాడు మరణము, 8 అక్టోబర్ 2009 రోజున మరణ స్థలము హైదరాబాద్ తెలంగాణ భారతదేశం వృత్తి మానవ హక్కుల సంఘ కార్యకర్త భార్య వసంతలక్ష్మి జీవిత చరిత్ర విద్యాభ్యాసం 1 నుండి డిగ్రీ వరకు తిరుపతిలో ఎస్ వి ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి వరంగల్ లోని ఆర్టీసీ నుంచి గణితంలో పీహెచ్డీ 1980లో కాకతీయ విశ్వవిద్యాలయంలో అధ్యాపకుడిగా ఉద్యోగంలో చేరిక 1985లో ఉద్యోగానికి రాజీనామా అప్పటినుండి హక్కుల ఉద్యమానికి పూర్తిగా అంకితం అయ్యాడు మూడు దశాబ్దాలుగా అవిశ్రాంత కృషి చలిపిన ప్రముఖ హక్కులనేత న్యాయవాది హేతువాది మేధావి హైదరాబాదులోని గుడిమల్కాపూర్ ప్రియా కాలనీలో నివసించినాడు ఆయన భార్య వసంతలక్ష్మి ఆంధ్రజ్యోతి పత్రికలో పాత్రికేయురాలు కుమారుడు ప్రభ గోపాల్ దీర్ఘకాలంగా అల్సర్ తో బాధపడ్డాడు, 8 అక్టోబర్ 2009 గురువారం రాత్రి గుండెపోటుతో హఠాత్ మరణం చెందాడు హక్కుల ఉద్యమ రంగం హక్కుల ఉద్యమానికి అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చి పెట్టిన బాలగోపాల్ జీవితాంతం ఉద్యమంలో కొనసాగినాడు గణిత శాస్త్రవేత్తగా ఎదిగిన ఆయన మానవతా విలువల కోసం పోరాడాడు ఆదివాసి ఉద్యమం నుంచి విప్లవ ఉద్యమం వరకు పౌరహక్కుల ఉద్యమం నుండి మానవ హక్కుల ఉద్యమం వరకు కూలీ పోరాటం నుంచి భూ పోరాటం వరకు అన్ని రకాల ఉద్యమాలతో పెనువేసుకు పోయిన నాయకుడు ఆయన ఎక్కడ అన్యాయం వివక్ష అనచివేత అసమానతలు కనిపించిన నిష్కర్షగా నిష్కర్ నిర్భయంగా పోరాడాడు ఈ క్రమంలో వచ్చిన బెదిరింపుల్ని ఈనాడు లెక్క చేయలేదు ఆయనపై ఎన్నోసార్లు భౌతిక దాడులు జరిగిన రెట్టించిన ఉత్సాహంతో పనిచేసినడు బూటకపు ఎన్కౌంటర్లను వెలుగులోకి తెచ్చి పోలీసులు ఆయనపై నక్సలైట్ గా ముద్ర వేసినారు కొత్తగూడెంలో ఓసారి ఆయనపై దాడికి పాల్పడిన పోలీసులు చనిపోయాడని భావించి మురికి కాలువలో పడవేసి వెళ్లగా పిడిఎస్యు కార్యకర్తలు ఆయనను కాపాడినారు పౌర హక్కుల నుండి మానహ హక్కుల వైపు రాజ్య హింసతో పాటు ప్రైవేటు హింసను ఆయన వ్యతిరేకించాడు పౌర హక్కుల సంఘం నుంచి ఆయన 1996లో విభేదించి బయటకు వచ్చి మానవ హక్కుల వేదికగా హెచ్ఆర్ఎఫ్ లు ఏర్పాటు చేసినారు ప్రజలు ఇబ్బంది పడతారని తెలిసి నక్సలైట్లు రాజ్య హింసకు వ్యతిరేకంగా హింస కార్యక్రమాలు చేపట్టడానికి ఆయన ఖండించినారు రాజ్య హింసతో పాటు ప్రజలపై గూండాలు రాజకీయ నాయకులు ఫ్యాక్షనిస్టులు చేసే హింసకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించినాడు మార్క్సిజం నుంచి ఆయన పక్క పోవడంపై అప్పట్లో రచయిత్రి రంగనాయకమ్మ కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు పుస్తకం రాశారు నక్సల్ భారీ ఉద్యమానికి ఎంతో మంది కార్యకర్తలను అందించిన ఆయన ఆ తరువాత క్రమంలో విప్లవ పార్టీల వైఖరిని తప్పు పట్టినాడు ప్రజలకు చేరువ కావడంలో ఎమ్మెల్ పార్టీలు విఫలమయ్యాయని విమర్శించినాడు ఆయన రాసిన లక్షల వరి ఉద్యమం గమ్యం గగనం చీకటి కోణం పుస్తకాలు సంచలన సృష్టించినై ఎన్కౌంటర్లలో పాల్గొన్న పోలీసుల పైన హత్య నేరం నమోదు చేయాలని ఆయన గట్టిగా వాదించినాడు విజయం సాధించినాడు ఈ రాష్ట్రంలో ఆయన అడుగుపెట్టని పల్లె లేదు పట్టణం లేదు అరణ్యాల నుంచి జన అరణ్యాల వరకు ఎక్కడ ఏ సమస్య తలచిన ఆయన తప్పనిసరిగా ఆ ప్రాంతానికి వెళ్లి అధ్యయనం చేసేవారు అందుకే మనం భౌగోళిక నైసర్గిక స్థితిగతులపై ఆయనకున్న జ్ఞానం అవ్వారం కాలుష్యం విద్య వ్యాపారం షెడ్యూలు నిర్వాసితులు మురికివాడలు కాశ్మీర్ సంక్షోభం మైనారిటీ హక్కులు మహిళా హక్కులు విద్యార్థి హక్కులు సాంప్రదాయ వృత్తులు అనుపరీక్ష జ్ఞానం గిరిజనుల అనారోగ్యం మన రాష్ట్రం దేశం ఎదుర్కొంటున్న ఏ సమస్య పైన అయినా ఆయన లోతైన అవగాహన కనబరుస్తూ మాట్లాడేవారు ఆయన 26 27 సంవత్సరాలకే గణిత శాస్త్రంలో పీహెచ్డీ పూర్తి చేసిన అసమాన ప్రతిభ సంపన్నుడు చదివింది గణిత శాస్త్రం అయినా సామాన్య శాస్త్రాలు హక్కులు చరిత్ర సాహిత్యం రాజ్యాంగం ఇలా విభిన్న రంగాలలో లోతైన అవగాహన గల మేధావి నిరాడంబరుడు సామాజిక పరిస్థితుల అధ్యయనంలో భాగంగా వందలాది కిలోమీటర్లు సైకిల్ పై ప్రయాణించినాడు విఖ్యాత రాజనీతి యజ్ఞుడైన రసూల్ దర్శకత స్ఫూర్తిగా ప్రతి సామాజిక సంక్షోభంలోనూ ప్రజల తరపున నిలబడటానికి



ప్రయత్నించిన ఎన్నో చరిత్ర గ్రంథాలను డిడి కోశంబి వంటి తత్వవేత్తలను తెలుగు పాఠకులకు పరిచయం చేస్తూ పుస్తకాలు రాశాడు హైకోర్టులో పేదల కార్మికులు నిర్వాసితుల వంటి బాధ్యత పక్షాన వాదించినాడు నేల నీరు అడవులు వంటి ప్రకృతి సంపదను కోట్లాదిమంది జీవన ఉపాధికి ఉపయోగించినాడు షెడ్డు వంటి అభివృద్ధి పథకాల పేరుతో ప్రభుత్వం స్థానిక ప్రజలకు నిలువు నీడ లేకుండా చేస్తుందని వారి జీవనోపాధికి నిఘాతం కలిగిస్తుందని నిర్భయంగా చెప్పేవాడు ఆయన కళ్ళను ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి దానం చేసినారు ఈరోజు కే బాలగోపాల్ గారు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫీచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీ ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగాబాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ కర్నాటి

## బీసీ హక్కుల సాధనకై శుక్రవారం ఉదయం 10 గంటలకు పద్మశాలి భవనం దుబ్బాక సిద్దిపేట జిల్లాలో జరిగే కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని కోరుకుంటూ కర్నాటి




రండి కదలిరండి ఉప్పెనల తరలిరండి మన జనాభా ఎంతో మన వాటా అంత బీసీల హక్కుల సాధనకై తేది, 9,10,2026, శుక్రవారం రోజున ఉదయం 10 గంటలకు వేదిక పద్మశాలి భవనము దుబ్బాక సిద్దిపేట జిల్లాలో జరుగు బీసీ హక్కుల పోరాట సభకు ముఖ్య అతిథులు టీ చిరంజీవులు గారు మాజీ ఐఏఎస్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర బీసీ మేధావుల ఫోరం చైర్ పర్సన్ చిరంజీవులు గారు రావడం జరుగుతుంది అందువలన జనగామ జిల్లా ప్రజానీకము మరియు చుట్టుపక్కల గ్రామాల నుండి మండలాల నుండి బిసిసామాజిక వర్గం కదలి రావాలని బీసీల దండు కదలాలని బీసీల ఐక్యతను చాటుకోవాలని మేమెంతో మాకంతా మనమెంతో మనకంత హిస్సా ఇజ్జత్ హుకోమత్ ఈ మూడు నినాదాలతో ముందుకు నడిపిస్తున్న ముద్దుబిడ్డ బిసి బిడ్డ నేత బిడ్డ చేనేత బిడ్డ టీ చిరంజీవులు గారి ఆధ్వర్యంలో వారి ప్రయాణంలో మనందరం కూడా పాలుపంచుకోవాలని వారికి మన అందరి మద్దతు ప్రకటించి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా విజయవంతంగా నిర్వహించాలని అధిక సంఖ్యలో మన బీసీ కుల బాంధవులు బిసి అక్కాచెల్లెళ్లు బీసీ అన్న తమ్ముళ్లు బీసీ మహిళా పులులు మరియు మేధావులు కవులు కళాకారులు ఉద్యమకారులు తెలంగాణ కోసం తెగించి కొట్లాడిన ప్రతి ఒక్క బీసీ బిడ్డ పాల్గొనాలని కోరుకుంటూ ఈ యొక్క కార్యక్రమాన్ని దిగ్విజయంగా జరపాలని కోరుకుంటూ మరొక్కసారి మన బీసీ సామాజిక వర్గానికి బీసీల ఐక్యతను కోరుకునే ప్రతి ఒక్కరికి నా మనస్సు పూర్తిగా శిరస్సు వంచి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ మనమందరం పాల్గొని సభను విజయవంతం చేయాలని చిరంజీవి గారి ఆధ్వర్యంలో మనందరం పయనించాలని పయనిస్తామని కోరుకుంటూ కర్నాటి మనోహర్ మహేశ్వరం బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మహేశ్వర నియోజకవర్గం భారత ఫీచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగాబాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన మీ కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి

## నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల ప్రతినిధి యాగండ్ల శ్రీనివాస్.



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ : 08-10-2026** నిర్మల్ జిల్లాలో ఏసీబీకి చిక్కిన ఫారెస్ట్ అధికారి నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని ఫారెస్ట్ ఆఫీసులో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఖానాపూర్ కు చెందిన ఓ వ్యక్తి టింబర్ డిపో పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. పర్మిషన్ ఇవ్వకపోగా ఫారెస్ట్ సెక్షన్ అధికారి ఎఫ్ఎస్ఓ రవీందర్ బాధితుడిని రూ.20వేలు లంచం డిమాండ్ చేసాడు. రూ.12 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. దీంతో బాధితుడు లంచం ఇవ్వలేక ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. రూ.12 వేలు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా ప్రగతిశీల తల్లి దండ్రుల సంఘం.



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ : 8-10-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్.** జిల్లా కమిటీలు ఏర్పాటు చేయటం కోసం తెలంగాణ రాష్ట్రంలో వున్నా 33 జిల్లాలో వున్న అంగన్ వాడిల నుండి యూనివర్సిటీ విద్య వరకు ప్రభుత్వ ప్రభుత్వేతర కులమతాలకు అతీతంగా పాఠశాల కళశాలల పేరెంట్స్ కమిటీ వేయుటకు ప్రతి జిల్లలోనూ పి పి ఎల్ తల్లిదండ్రుల సంఘం కమిటీలు ఏర్పాటు చేయుటకు రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకొని మీ ముందుకు వస్తుంది జిల్లా కమిటీలో పని చేయడానికి నేను పిల్లల సమస్యలు ప్రవర్తన ఎదుగుదల దృష్టిలో పెట్టుకొని నాకు అవకాశం కల్పిస్తే నేను మాట్లాడుతాను పనిచేస్తాను పై అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కరించే దిశగా పని చేస్తా అనుకునే వారు తప్పకుండా రండి అందరం కలిసి పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులుగా పని చేద్దాం.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551

## గౌడ కులస్తుల హక్కుల సాధన కోసం మోకుదెబ్బ రాష్ట్రవ్యాప్త ఐక్య ఉద్యమాలు



మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు, ౧+గా జీూజ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్ ఈరోజు పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలో మోకుదెబ్బ జిల్లా ముఖ్యుల సమావేశం తోట అనిల్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి పైరి రవి గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించడం జరిగింది అమరవేణి నర్సాగౌడ్ బైరి రవి గౌడ్ మాట్లాడుతూ:- రాష్ట్రవ్యాప్తంగా గౌడ కులస్తులను ఐక్యం చేస్తూ త్వరలోనే నిజాంబాద్ జిల్లా ఆర్మూర్డివిజన్ కేంద్రంలో భారీ సభను నిర్వహించబోతున్నాము సభకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది గౌడ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో గౌడ కులస్తులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేస్తూ జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న జనగామ జిల్లాగా మారుస్తూ గీత కార్మికుల ప్రమాద బీమా ను 10 లక్షలకు పెంచి షరతులు లేకుండా ఇవ్వాలని ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని కోరారు. వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించబోతున్న ఎయిర్పోర్టుకు బత్తిని మొదలయ్య గౌడ్ ఎయిర్ పోర్టుగా నామకరణ చేయాలని లేనియెడల పాపన్న గౌడ్ పేరును నామకరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గౌడ కులస్తులపైన అగ్రకులాలు బీడీసీల పేరిట చేస్తున్న దాడులను వెంటనే అరికట్టాలని నిజాంబాద్ జిల్లా ఆర్మూర్ ప్రాంతంలో తాళ్లరాంపూర్ లో జరిగిన సాంఘిక బహిష్కరణకు బాధ్యులైనటువంటి బీడీసీ నాయకులు అందరిపైనా గతంలోనూ కేసులు నమోదయి ఉన్నప్పటికీ వాటిపైన చార్జిసిట్ వేయకుండా ఉంటూ వారిని కఠినంగా శిక్షించకుండా కొందరు అధికార పార్టీ అగ్రకులాల రెడ్డి సామాజిక వర్గం మొత్తం వారికి సపోర్ట్ చేయడం జరుగుతుంది అన్నారు. పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలపై గౌడ కులస్తులకు పై దళితుల పైన దాడులు చేస్తూ సాంఘిక బహిష్కరణ చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడాన్ని మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీలు తీవ్రంగా ఖండిస్తూ వెంటనే అరెస్టు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరిస్తూ ఆర్మూరు మండల కేంద్రంలో జరిగే భారీ సభలను త్వరలోనే తేదీ నిర్వహించడం జరుగుతుంది కనుక రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి గౌడ కులస్తులందరూ లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరుతున్నాం. అలాగే నిజాంబాద్ జిల్లాలో కొందరు బడా కాంట్రాక్టర్లు గౌడ సంఘం పేరిట గీత కార్మికులను విభజిస్తూ పేదగీతాల కార్మికుల వృత్తిని బలవంతంగా లాక్కుంటూ వారి వృత్తులు లేకుండా చేస్తూ న్యాయం చెప్పమని సంఘం దగ్గరకు వెళితే ఒక వర్గానికి తొత్తులుగా మారి మనోవర్గానికి పేదవాళ్లకు అన్యాయం చేస్తున్నటువంటి విషయం పైన మోకుదెబ్బ సీరియస్ గా నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇక నుండి జిల్లాలో పేద గీత కార్మికుడికి అన్యాయం జరిగిన మోకుదెబ్బ బాధితుల పక్షాన నిలబడి పోరాడుతుందని హెచ్చరిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో తోట రాయలింగు గౌడ్, మల్యాల శ్రీనివాస్ గౌడ్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, తోట రాజ్ కుమార్ గౌడ్, సారయ్య గౌడ్ శ్రీనివాస్ గౌడ్ రాజయ్య గౌడ్ ఓం ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## సీఈసీ, కమిషనర్ల నియామకాలు రద్దు చేయాలి.. సుప్రీంకోర్టులో పిటిషన్

దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్న తరుణంలో, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ నియామకానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆయనతో పాటు మరో ఇద్దరు ఎన్నికల కమిషనర్ల నియామకాలను సవాలు చేస్తూ సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌తో పాటు కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి నియామకాలను రద్దు చేయాలని పిటిషనర్ కోరారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికులను తప్పుదోవ పట్టిస్తోంది.




**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ : 8-10-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్.రూ.6,323 వేల కోట్లు బ్యాంకులో లాభాలు ఉంటే రూ. 4,000 వేల కోట్ల అప్పు ఎందుకు తెచ్చారు ? బ్యాంకుల్లో డబ్బులు ఉంటే అప్పులు ఎందుకు తెచ్చారో కార్మికులకు సమాధానం చెప్పాలి ?లాభాలు ఎందుకు తగ్గుతున్నాయి.. దీనికి కారణం ఎవరు ?- మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు గారు

## మాంగల్యం షాపింగ్ మాల్ ప్రారంభించిన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ : 8-10-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్. నిర్మల్‌లో మాంగల్యం షాపింగ్ మాల్‌ను మాజీ మంత్రి శ్రీ అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి గారు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపింగ్ మాల్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన, ప్రజలకు నాణ్యమైన వస్త్రాలు, షాపింగ్ సదుపాయాలు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో అల్లోల మురళీధర్ రెడ్డి ప్రముఖ పరిశ్రమికవేత, అల్లోల తిరుపతి రెడ్డి, ఎన్ శ్రీనివాస్ పి ఎ , మాజీ టెంపుల్ చైర్మన్ ఆమేడ శ్రీధర్, డీసీసీ వైస్ చైర్మన్ రాథోడ్ రాందాస్,పాకాల రాంచేందర్, రవి, రమేష్, వినయ్ రఘుదీర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో అంగన్ మిలాన్ సేవలు కొంపల్లిలో( అంగన్వాడి ఉద్యోగుల సేవలు వేల కట్టలేనివి).



**మహా న్ న్యూస్ అక్టోబర్ 8 మేడ్చల్ జిల్లా పత్రిక విలేఖరి కుర్ర రవీందర్ గౌడ్.** భారత ప్రధాని కారణజన్మోడ్లు శ్రీ నరేంద్ర మోడీ గారు నిర్విరామంగా 25 సంవత్సరాల ప్రజాసేవను పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు శ్రీ ఎన్ రామచంద్ర రావు మరియు మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు శ్రీ గిరి వర్ధన్ రెడ్డి గార్ల సూచన మేరకు బిజెపి కొంపల్లి డివిజన్ అధ్యక్షులు పెద్ద బుద్ధుల సతీష్ సాగర్ అంగన్ మిలాన్ సేవా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా కొంపల్లి డివిజన్ పరిధిలోని ఐదు అంగన్వాడి కేంద్రాలను మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి రాజారెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు సరితారావు గారితో కలిసి సందర్శించి అంగన్వాడి ఉద్యోగులను మరియు సేవకులను సత్కరించారు చాలీ చాలని జీతాలతో అంగన్వాడి ఉద్యోగులు, సహాయకులు చేస్తున్న సేవల అభినందనీయం కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శంకర్ నాయక్, మధు, మాధురి, మహేందర్ సాగర్, ఆస్కానిక్ సతీష్ సాంబ తదితరులు పాల్గొన్నారు.

## చిత్రపటంలో కూన శ్రీశైలం గౌడ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**మహాను న్యూస్ అక్టోబర్ 8 పత్రిక విలేకరి రవీందర్ గౌడ్.** చిత్రపటం ద్వారా భారత వైమానిక దళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ వివిధ హోదా శ్రేణులలో ఉన్న అగ్రశ్రేణి నాయకులు మరియు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్, మేడ్చల్ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్, 286 వ డివిజన్ అధ్యక్షులు నరసింగరావు.




## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ : 8-10-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్. నిర్మల్: నిర్మల్ నియోజకవర్గంలోని సారంగాపూర్, నిర్మల్ రూరల్, నిర్మల్ టౌన్, సోన్ మండలాల్లో వివిధ కారణాలతో బాధపడుతున్న పలు కుటుంబాలను నిర్మల్ ఎమ్మెల్యే, బీజేఎల్పీ నేత శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాల పరిస్థితులను అడిగి తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని భరోసా కల్పించారు....

## సుప్రీంకోర్టు క్షమాగుణం వల్లే దేశంలో నేరాలు

మరణశిక్షలను జీవిత ఖైదుగా మార్చే విషయంలో సుప్రీంకోర్టు క్షమా గుణం వల్లే దేశంలో నేరాలు పెరుగుతున్నాయని, దీనికి ఎక్కడో ఒకచోట ముగింపు పలకాలని దేశ అత్యున్నత న్యాయస్థానం జడ్జి జస్టిస్ దీపాంకర్ దత్తా వ్యాఖ్యానించారు. గతంలో హత్య కేసుల్లో శిక్షలు ‘అరుదైన వాటిలో అత్యంత అరుదైన’ సిద్ధాంతం ఆధారంగా ఉండేవని అన్నారు. ఎందుకంటే ఆ రోజుల్లో హత్యలు చాలా అరుదుగా జరిగేవని, కానీ ప్రస్తుత రోజుల్లో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మర్డర్ కేసులో మరణశిక్షను యావజ్జీవ కారాగార శిక్షగా మార్చుకున్న ఒక ఖైదీని ముందస్తుగా విడుదల చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ శీల్ నాగులతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దీపాంకర్ దత్తా ఈ వ్యాఖ్యలు చేశారు.

**‘క్షమా గుణానికి ఎక్కడో ఒక చోట ఎండ్ కార్డ్ పడాలి’**

‘సుప్రీంకోర్టు క్షమాగుణం వల్లే దేశంలో నేరాలు పెరుగుతున్నాయి. దీనికి ఎక్కడో ఒకచోట ముగింపు పలకాల్సిన అవసరం ఉంది. ఒక తండ్రి తన సొంత పెద్ద కుమార్తెపై అత్యాచారం చేసి, ఆమెను హత్య చేశాడు. ఆ కేసులో అతడి భార్య ఇచ్చిన సాక్ష్యం ఆధారంగా నిందితుడికి జీవిత ఖైదు పడింది. కొన్నేళ్ల తర్వాత ఆ నిందితుడు పెరోల్‌పై బయటకు వచ్చి తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పినందుకు పగతో భార్యను (చిన్న కూతురి కళ్ల ముందే) దారుణంగా హత్య చేశాడు. చిన్న కుమార్తె ఇచ్చిన సాక్ష్యం ఆధారంగా అతడికి కోర్టు మరణశిక్ష విధించింది. అయితే, ఆ నిందితుడు చిన్న కూతురిని చంపలేదనే కారణంతో సుప్రీంకోర్టు అతడి మరణశిక్షను కాస్త మళ్లీ జీవిత ఖైదుగా తగ్గించింది. అందుకే సుప్రీంకోర్టు క్షమించే గుణానికి ఎక్కడో ఒకచోట ముగింపు పలకాల్సిందే’ అని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దీపాంకర్ దత్తా పేర్కొన్నారు.

**విద్యాసంస్థల పరిసరాల్లో బీట్ పెట్రోలింగ్?ను పెంచాలి : సుప్రీంకోర్టు**

మరోవైపు, దిల్లీ-ఎన్‌సీఆర్‌లో ఇటీవల కాలంలో జరిగిన అత్యాచార ఘటనలపై సుమోటోగా విచారిస్తున్న సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దేశ రాజధాని దిల్లీలో నేరాలను గుర్తించడం, నివారించే అవసరాన్ని వివరించింది. ముఖ్యంగా విద్యాసంస్థల పరిసరాల్లో బీట్ పెట్రోలింగ్‌ను పెంచాలని దిల్లీ పోలీసులు, రవాణా శాఖ, స్థానిక పరిపాలన యంత్రాంగానికి ఆదేశించింది. అలాగే ప్రజా రవాణా వాహనాల డ్రైవర్లు, సహాయకులను కఠినంగా తనిఖీ చేయాలని సూచించింది. అవసరమైన అనుమతులు లేకుండా పనిచేస్తున్న అనధికార మద్యం దుకాణాలు, సంస్థలను గుర్తించి చట్ట ప్రకారం వాటిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

# రియాద్‌పై హూతీల దాడులు విమాన సర్వీసులు రద్దు చేసిన భారత్

సౌదీ అరేబియాలో పరిస్థితులు ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారాయి. రియాద్‌లోని కింగ్ ఖలీద్ అంతర్జాతీయ విమానాశ్రయం, ఆభా అంతర్జాతీయ విమానాశ్రయాలను లక్ష్యంగా చేసుకుని హూతీ రెబల్స్ దాడులకు పాల్పడటంతో విమాన రాకపోకలపై ప్రభావం పడింది. భద్రతా కారణాలతో భారత్‌కు చెందిన పలు విమానయాన సంస్థలు రియాద్ సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేశాయి. ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ రియాద్‌కు వెళ్లే, అక్కడి నుంచి వచ్చే విమానాలను అక్టోబర్ 10 వరకు రద్దు చేస్తున్నట్లు ప్రకటించాయి. ప్రస్తుత పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని, ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని సంస్థలు తెలిపాయి. రద్దైన టికెట్లకు పూర్తి రిఫండ్ లేదా ఉచితంగా మరో తేదీకి మార్చుకునే అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించాయి. గురువారం దిల్లీ నుంచి రియాద్‌కు బయల్దేరిన ఎయిరిండియా విమానం కూడా పరిస్థితుల నేపథ్యంలో తిరిగి దిల్లీకి వచ్చేసింది. అనంతరం ఆ విమానాన్ని రద్దు చేశారు. ప్రయాణికులకు పూర్తి రిఫండ్ అందిస్తామని ఎయిరిండియా తెలిపింది. కోచి నుంచి రియాద్‌కు వెళ్లాల్సిన రెండు విమానాలు కూడా రద్దయ్యాయి. కోచి అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి గురువారం రాత్రి బయల్దేరాల్సిన అకాసా ఎయిర్‌ క్యూ523, సౌదియా ఎస్‌వీ775 విమానాలను రద్దు చేశారు. ఈ విమానాల్లో టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులు సంబంధిత విమానయాన సంస్థల కస్టమర్ కేర్‌ను సంప్రదించి తదుపరి ప్రయాణ ఏర్పాట్ల గురించి తెలుసుకోవాలని విమానాశ్రయ అధికారులు సూచించారు. రియాద్‌లోని కింగ్ ఖలీద్ అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు ఆభా విమానాశ్రయంపై అక్టోబర్ 6, 7 తేదీల్లో దాడులు జరిగినట్లు సౌదీ అధికారులు తెలిపారు. ఈ ఘటనల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, 36 మంది గాయపడ్డారు. ఆభా విమానాశ్రయంలో ఇద్దరు మృతి చెందగా, 28 మంది గాయపడ్డారు. కింగ్ ఖలీద్ విమానాశ్రయంపై జరిగిన దాడిలో ఒకరు మరణించగా, ఎనిమిది మంది గాయపడ్డారు. ఆ దాడులకు యెమెన్‌లోని హూతీ మిలీషియా బాధ్యత వహించినట్లు సమాచారం. రియాద్ వైపు ప్రయోగించిన రెండు బాలిస్టిక్ క్షిపణులను అడ్డుకుని ధ్వంసం చేసినట్లు సౌదీ నేతృత్వంలోని సంకీర్ణ దళాలు తెలిపాయి. ఖమీస్ ముషైత్ వైపు వచ్చిన మరో క్షిపణిని కూడా అడ్డుకున్నట్లు వెల్లడించాయి. క్షిపణులను అడ్డుకునే సమయంలో కిందపడిన శకలాల కారణంగా రియాద్‌లోని ఓ కిండర్‌గార్టెన్, ఓ వైద్య కేంద్ర భవన సముదాయానికి నష్టం వాటిల్లినట్లు సౌదీ పౌర రక్షణ విభాగం తెలిపింది. దాడులకు ప్రతిస్పందనగా సౌదీ నేతృత్వంలోని సంకీర్ణ దళాలు యెమెన్‌లో హూతీలకు చెందిన 82 సైనిక లక్ష్యాలను ధ్వంసం చేసినట్లు ప్రకటించాయి. సౌదీలోని పౌరులు, పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకున్న దాడులను సహించబోమని సంకీర్ణ దళాల ప్రతినిధి హెచ్చరించారు. ఇక దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోవడం పూర్తిగా ఆమోదయోగ్యం కాదని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సానుభూతి తెలిపిన భారత్.. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. సౌదీ ప్రజలకు, ప్రభుత్వానికి భారత్ అండగా ఉంటుందని పేర్కొంది.

**భారతీయులకు సూచనలు**

మరోవైపు సౌదీలోని భారతీయులకు రియాద్‌లోని భారత రాయబార కార్యాలయం కీలక సూచనలు చేసింది. ప్రస్తుత పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలని, అవసరమైనప్పుడు ఇళ్లలోనే ఉండాలని సూచించింది. స్థానిక అధికారులు అధికారికంగా జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరింది. దాడులకు సంబంధించిన వీడియోలు, వార్తలను ధృవీకరణ లేకుండా ఫార్వర్డ్ చేయడం లేదా సోషల్ మీడియాలో మళ్లీ పోస్టు చేయవద్దని హెచ్చరించింది. రియాద్‌లోని భారత రాయబార కార్యాలయం, జెడ్డాలోని కాన్సులేట్ సాధారణంగానే పనిచేస్తున్నాయని తెలిపింది.